

keratam.in www.digital.keratam.in

కెరటం

డిజిటల్ విప్లవం

మంగళవారం,06 డిసెంబర్ 2022 పేజీలు :

## మంత్రి అజయ్ కలల ప్రపంచంలో నిజామాబాద్ బృందం

# సుందర దృశ్యం ఖమ్మం నగరం

◆సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఖమ్మం నగరం అందాలను పరిశీలించేందుకు విచ్చేసిన నిజామాబాద్ ఎమ్మెల్యే, కమిషనర్, మేయర్, కలెక్టర్, ఇంజనీరింగ్ అధికారులు

◆మంత్ర ముగ్దులను చేసిన ఖమ్మం సొగసులు..

◆క్లీన్ సిటీగా ఉందంటూ ప్రశంసలు కురిపించిన నిజామాబాద్ బృందం

◆బోటు షికారు, లకారం ట్యాంక్ బండ్‌పై అందాలకు మురిసిన బృందం

◆బృందం వెంట మేయర్ నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్, కార్పొరేటరు తదితరులు

వనం నాగయ్య, కెరటం న్యూస్



**ఎటు చూసినా పచ్చని చెట్లు, మధ్యలో నల్లతాచులాంటి మెలికలు తిరిగిన అందమైన మెరిసే తారురోడ్లు, ఆ రోడ్ల మధ్య అందమైన రంగురంగుల పూల చెట్లతో నిండిన డివైడర్లు, కాంతులీనుతున్న అందమైన వీధిలైట్లు, ఆ లైట్లకు అల్లుకుని కండ్లు మిరిమిట్లు గొలిపేలా ఎల్ఈడీ బల్బులు..అక్కడక్కడా నగరంలో పచ్చని హరితవనాల సువాసనల సోయగం, అందమైన పూలమెక్కలతో నిండిన పట్టణ ప్రకృతి వనాలు, ఇక నగరం నడిబొడ్డున విద్యుత్ దీపాలతో ధగధగలాడుతున్న లకారం తీగల వంతెన, లకారం ట్యాంక్ బండ్, ఇలా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కలల ప్రపంచమని చెప్పుకునే ఖమ్మం నగరం అందాలకు నిజామాబాద్ నుండి వచ్చిన ప్రత్యేక బృందం ఆద్యంతం ఆశ్చర్యచకితులయ్యారంటే అతిశయోక్తికాదు. ఒకప్పటి ఖమ్మానికి నేటి ఖమ్మానికి సరిపోల్చితే ఊహించనంత వ్యత్యాసం.. అందుకే సీఎం కేసీఆర్ మనసు గెలుచుకుని ఖమ్మం గుమ్మం నేడు యావత్ తెలంగాణ రాష్ట్రానికి ఆదర్శమని ప్రశంసలు అందుకుంటోంది.**



ఒక్కమాటలో చెప్పాలంటే సీఎం కేసీఆర్ అదేశంతో ఖమ్మం అభివృద్ధిని సందర్శించిన నిజామాబాద్ ఎమ్మెల్యే, కలెక్టర్, నేయర్, మున్సిపల్ కార్పొరేషన్ ప్రజా ప్రతినిధులు, అధికారులకు కనిపించిన దృశ్యాలివి. ఇక ఇంతటి ముగ్ద మనోహర దృశ్యాలను వీక్షించిన నిజామాబాద్ బృందం మంత్రి పువ్వాడ విజన్‌కు అభినందనలు, ప్రశంసలు కురిపించకుండా ఉండలేక పోయారు. తక్కువ సమయంలో ఇంత అభివృద్ధి ఎలా సాధ్యం అయిందని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్న బృందం నగరంలోని అందాలను తనివితీరా ఆస్వాదించారు. అభివృద్ధిని చూడాలని ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పడం మామూలు విషయం కాదంటున్న ప్రజా ప్రతినిధులు ఇప్పుడు కండ్లకు ఇంపుగా ఉందన్నారు. మునుపెన్నడూ లేనంత అభివృద్ధి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కృషి మేరకు ఖమ్మం నగరం సాధించిందని అన్నారు. ఫలితంగా ఖమ్మం నియోజకవర్గ స్వరూపం పూర్తిగా మారిపోయిందన్నారు. ఖమ్మం మున్సిపాలిటీ ఇతర మున్సిపాలిటీలకు ఆదర్శంగా నిలిచిందని కితాబిచ్చారు



**మంత్రిఅజయ్‌కలల ప్రపంచంలో విహరించిన నిజామాబాద్ ప్రత్యేక బృందం..**

మంత్రి అజయ్ కలల ప్రపంచం ఖమ్మంలో జరిగిన అభివృద్ధిని స్వయంగా పరిశీలించేందుకు నిజమాబాద్ ఎమ్మెల్యే గణేష్ బిగాల, మేయర్ దండు నీతు కిరణ్, కలెక్టర్ నారాయణ రెడ్డి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ చిత్ర మిశ్రా, మున్సిపల్ డీఈలులు, ప్రణాళిక, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ తదితర విభాగాల అధికారులు ఖమ్మం వచ్చి స్వయంగా లకారంను సందర్శించి అద్భుతమని కితాబు లిచ్చారు. పువ్వాడ అజయ్ కుమార్ ఎమ్మెల్యేగా ఎన్నికైన నుంచి అనతి కాలంలోనే మంత్రిగా తెరాస ప్రభుత్వం సహకారంతో ముఖ్యమంత్రి కేసీఅర్ నాయకత్వములో పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో గడచిన మూడేళ్లలో ఖమ్మం అభివృద్ధికి చిరునామాగా నిలిచింది. అభివృద్ధి, సంక్షేమంపైనే ప్రత్యేక దృష్టి సారించి, అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన మంత్రి పువ్వాడకు ఖమ్మం ప్రజలు నీరాజనాలు పలుకుతారు. అభివృద్ధి అంకెల్లో చివరి సంఖ్యగా ఉన్న ఖమ్మంను మొదటి వరుసలో నిలిపి ఇతర కార్పోరేషన్‌లు చూసి నేర్చుకునే స్థాయికి ఎదిగి, ఇతర కార్పోరేషన్ లకు స్ఫూర్తిదాయకం నిలవటం ఖమ్మం చరిత్రలో ఇదో కలికితురాయి అన్నారు. ఖమ్మం ఎంతలా అభివృద్ధి చెందిందంటే సాక్షాత్తు ముఖ్యమంత్రి కేసీఅరే స్వయంగా నిజామాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ అభివృద్ధి ప్రణాళిక స్థాయి సమావేశంలో ప్రస్తావించడం ఖమ్మం ప్రగతికి ప్రోగ్రెస్ రిపోర్ట్ అన్నారు. ఒకప్పుడు ఆగం ఆగంగా ఉన్న ఖమ్మం నేడు చూడండి ఎంత అద్భుతంగా చేశారో... అన్న ముఖ్యమంత్రి కేసీఅర్ వ్యాఖ్యలకు యావత్ సభ నివ్వెర పోయారంటే ఖమ్మం ఏ స్థాయిలో ప్రగతి సాధించింది అవగతం అవుతుందన్నారు. అందుకు శక్తివంచన లేకుండా కృషి చేసిన మంత్రి పువ్వాడ ఆలోచనా విధానాన్ని ప్రశంశించా ల్సిందేనన్నారు. అభివృద్ధిని ఇతర జిల్లాలకు ఆదర్శంగా చూపడం ఖమ్మం నగర ప్రజలకు గర్వకారణమని అన్నారు. లకారం అందాలను చూస్తూ అందులో బోటింగ్ చేసి ఆనందించారు.

### మరో రెండు రోజుల పాటు వీక్షించనున్న బృందం

ఖమ్మం నగర అభివృద్ధిని పరిశీలించేందుకు ప్రత్యేకంగా వచ్చిన నిజామాబాద్ బృందం మరో రెండు రోజుల పాటు ఇక్కడే ఉండి ఖమ్మం నగరంలో ఇప్పటి వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి పనులను స్వయంగా పరిశీలించ నున్నారు. అభివృద్ధిలో ఎక్కడో అట్టడుగున ఉన్న ఖమ్మంకు ఇంతటి కీర్తిప్రతిష్టలు దక్కడం పట్ల మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి నగర ప్రజలు సర్వదా హర్షధ్వానాలు కురిపిస్తున్నారు. మరింత అభివృద్ధి చెందాలన్నారు.

